క్లుప్తంగా

నేడు కంటివెలుగు శిబిరం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 9వ వార్డులోని కేవీటీ స్పోర్ట్స్ క్లబ్‌తో పాటు మండలంలోని దంతూర్ గ్రామాల్లో సోమవారం ఏర్పాటు వెలుగు శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు మండల వైద్యాధికారి యాదగిరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో గౌడ సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా బద్దం యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా సుర్వి లింగస్వామి, ఉపాధ్యక్షులుగా బుచ్చయ్య, సహాయ కార్యదర్శిగా మారగోని శంకర్ పాల్గొన్నారు.

హిందూధర్మాన్ని కాపాడాలి



సమావేశంలో పాల్గొన్న సభ్యులు

యాదగిరిగుట్ట: హిందూధర్మాన్ని కాపాడేందుకు వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ సభ్యులు కృషి చేయాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహ కార్యదర్శి తోట భానుప్రసాద్ అన్నారు. పట్టణంలోని బుచ్చిదాసు ఆశ్రమంలో ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వీహెచ్‌పీ విభాగ్ స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. హిందువును హిందువుగా జీవించాలనే నినాదంతో అందరు ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మేడిపల్లి మోహన్‌రావు, ప్రచార ప్రముఖ్ బాలస్వామి, సహ సంత్సంగ్ బొడ్డుపల్లి సతీష్, భజరంగ్‌దళ్ ప్రాంత కో కన్వీనర్ కన్నెబోయిన వెంకట్, సుధాకర్, ప్రవీణ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



తుర్కపల్లి : పార్టీలో చేరినవారితో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

తుర్కపల్లి : మండలంలోని వేల్పుపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఆదివారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ జెరిపోతుల ఎల్లేశ్, నాయకులు దిరావత్ లింగా, కరుణాకర్, శ్రీకాంత్, విజయ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రీశైలం, అమరసింహ రెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు ఆదివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎడ్ల సురేందర్‌రెడ్డి, మహేష్, రమేష్, సతీష్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, మల్లారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని బాహుపేట గ్రామంలో కనక దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, క్రిష్ణ, దశరథ, కిషన్, కుమారస్వామి, సంతోష్ కుమార్, పోశెట్టి, భాస్కర్, రాజు మణికాంత్ పాల్గొన్నారు.

మారెమ్మ దేవాలయ వార్షికోత్సవం

ఆత్మకూరు(ఎం): మండలంలోని మొరిపిరాలలో మారెమ్మ దేవాలయ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సామ తిరుమలరెడ్డి, పాలెం మనోహర శర్మ పంతులు పాల్గొన్నారు.

'అసత్య ఆరోపణలను ఖండిస్తున్నాం'

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని బస్టాండ్‌ను తరలించొద్దని సీపీఐ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటానికి బలం పెరుగుతుందనే అసూయతో బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తున్నామని సీపీఐ నాయకులు అన్నారు. యాదగిరిగుట్టలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ.. బస్టాండ్‌ను పట్టణంలో యథావిధిగా కొనసాగించాలని కోరుతూ 2017 మార్చి 4న 10వేల మంది సంతకాలు సేకరించి కలెక్టర్‌కు అందజేశామన్నారు. 2019లో మండలంలోని సమస్యలు పరిష్కరించాలని మూడురోజులు పాదయాత్ర చేశామన్నారు. 2020లో సైతం బస్టాండ్ స్థానికంగానే ఉండాలని డిపో కార్యాలయం ఎదుట ధర్నా చేసి, అధికారులకు వినతిపత్రం అందజేశామని గుర్తుచేశారు. సమావేశంలో సీపీఐ యాదాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, జిల్లా సమితి సభ్యుడు బబ్బూరి శ్రీధర్, పేరబోయిన పెంటయ్య, మహేందర్, బంగారు, ఆరె పుష్ప, వెంకటేష్, మన్సూర్ పాషా, శంకర్ తదితరులున్నారు.

హడలెత్తిస్తున్న గ్రామ సింహాలు

- రాళ్లజనగాంలో కుక్కల స్వైరవిహారం
- శునకాల దాడిలో ఇటీవల 25మూగజీవాలు మృతి
- ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



రాళ్లజనగాంలోని ఓ వీధిలో తిరుగుతున్న కుక్క



కుక్కల దాడిలో మృతి చెందిన లేగ దూడతో పాడి రైతులు (ఫైల్)

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలం రాళ్లజనగాం గ్రామంలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులపై దాడి చేసి గాయాల పాలు చేస్తున్నాయి. రాత్రి సమయంలో పశువుల పాకల వద్ద ఉన్న లేగ దూడలు, గొర్రెలు, మేకలను, పౌల్ట్రీ ఫామ్‌లోని కోళ్లపై దాడి చేసి, చంపుతున్నాయి. దీంతో గ్రామంలోని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వ్యవసాయ బావుల వద్దే కావలి..

రాళ్లజనగాం గ్రామంలో గత పది రోజులుగా వీధి కుక్కల దాడిలో 25 మూగ జీవాలు మృతి చెందాయి. ఈ దాడులన్నీ రాత్రి సమయంలో జరుగుతున్నాయని రైతులు వాపోతున్నారు. కుక్కలు దాడులు చేస్తుండడంతో ప్రతిరోజు వ్యవసాయ బావుల వద్దే కావలి ఉండాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు.

బస్వాపురం రిజర్వాయర్ నుంచి వస్తున్నాయని..

గ్రామంలో దాడులకు పాల్పడుతున్న కుక్కలు బస్వాపురం రిజర్వాయర్ నుంచి వస్తున్నాయి. రిజర్వాయర్ పనులు జరుగుతున్నప్పుడు, అక్కడ పనిచేసే కూలీలు, వ్యర్థ పదార్థాలను, ఆహారంగా కుక్కలకు పెట్టేవారు. ప్రస్తుతం ప్రాజెక్టు పనులు ఆపివేయడంతో అక్కడి కూలీలు వెళ్లిపోయారు. దీంతో వాటికి సరైన ఆహారం దొరకకపోవడంతో, గ్రామంలోని మూగజీవాలను చంపుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు.

కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి



కుక్కలు మాకు నిద్రలేకుండా చేస్తున్నాయి. గ్రామంలోని వ్యవసాయ బావుల వద్ద మూగజీవాలపై రాత్రి సమయంలో దాడి చేస్తున్నాయి. మా పశువుల పాకలో 2 లేగ దూడలను చంపివేశాయి. దీంతో ఆవులు పాలు కూడా ఇవ్వడం లేదు. కుక్కల భయానికి బావుల వద్దే పడుకుంటున్నాం. తక్షణమే వీధి కుక్కల బెడద నివారించాలి.

– బాలయ్య, రైతు, రాళ్లజనగాం

కుక్కలను తరలించాలి



వ్యవసాయ బావుల వద్ద మూగజీవాలపై వీధి కుక్కలు గత కొన్ని రోజులుగా దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో లేగలు, గొర్రెలు, మేకలు మృతి చెందాయి. పాడి రైతులకు నష్టం వాటిల్లుతుంది. వీటిని ఇక్కడి నుంచి తరలించాలని ఎంపీడీఓ, ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– తెల్జీరీ శ్రీశైలం, సర్పంచ్ రాళ్లజనగాం

వైభవంగా లక్ష్మీనారాయణస్వామి ధ్వజారోహణం



ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ధ్వజారోహణం, బలిహరణం, గరుడ ముద్ద కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రభోధకి అగ్ని ప్రతిష్ఠ, హోమం, సాయంత్రం దేవతాహ్వానం, భేరిపూజ, హారతి, ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంకం యాదగిరి, రావుల మోహన్‌రెడ్డి, సంతోష, కౌన్సిలర్ భోగ భానుమతి విష్ణు, ధర్మకర్తలు రఘు, ప్రకాశ్, ఇందిర మల్లేశ్, ఉభయాకర్, లింగస్వామి, జానకిరాములు, సురేశ్, అంజయ్య, రామకృష్ణ, చేరాల పద్మనర్సింహ లక్ష్మీకాంత్, లింగాచారి, నర్సింహ, మహేశ్, గంజి రాజు, కార్తీక్, మహేందర్, హరిశంకర్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే అవసరం



ఆత్మకూరు(ఎం) : మెమొంటోలు అందుకుంటున్న విద్యార్థులు

ఆత్మకూరు(ఎం): ఆత్మరక్షణకు కరాటే అవసరమని విక్టరీ షోటోకాన్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ బీసు చందర్ గౌడ్ అన్నారు. ఆదివారం విక్టరీ షోటోకాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ ఇండియా మార్షల్ ఆర్ట్స్ కరాటే చాంపియన్ షిప్–2023 పోటీలను ఆదివారం ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర రెడ్డి, ఎంపీటీసీ యాస కవిత, ఎస్‌ఐ మధు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, శ్రీనువాస్, శ్రీనువాస్ గౌడ్ హరిశంకర్‌గౌడ్, పాపయ్య, మల్లికార్జున్‌గౌడ్, రమేష్, రణధీర్, రవి పాల్గొన్నారు.

గుండాల : ఆత్మకూరు మండల కేంద్రంలోని జేఏఎస్ గార్డెన్‌లో విక్టరీ షాటోఖాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ ఇండియన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ 2023 పోటీల్లో కేజీబీవీ విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించినట్లు ఎస్‌ఓ విజయలక్ష్మి తెలిపారు. పాఠశాలలోని విద్యార్థినులు ఏడుగురు గోల్డ్ మెడల్స్, 12 మంది సిల్వర్ మెడల్స్, 9 మంది బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో జీసీడీఓ నిర్మలజ్యోతి, పీఈటీ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలి



భూదాన్‌పోచంపల్లి : ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో గ్యాస్‌ధర పెంపును నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలతో సామాన్యుడిపై పెనుభారం పడిందన్నారు. కార్యక్రమంలో కోట రాంచంద్రారెడ్డి, మంచాల మధు, కల్కూరి భిక్షపతి, దుబ్బాక జగన్, లక్ష్మయ్య, యాదగిరి పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

బీబీనగర్ : కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మండలంలోని భట్టుగూడెం గ్రామంలో ఆదివారం గ్యాస్ సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కాశపాక దయాకర్, మహిళలు మంగమ్మ, లలిత, మహేశ్వరి, శ్రావణి, అంజమ్మ, వసంత, నాగమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఫౌండేషన్ సేవలను విస్తరిస్తాం



బొమ్మలరామారం : వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం : బీర్ల ఫౌండేషన్ చేపడుతున్న సేవలను విస్తరిస్తామని ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని పిల్లిగుండ్లతండాలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం వాలు తండా, లక్క తండాలలో వాటర్ క్యాన్లను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేష్, చీర సత్యనారయణ, యావపూర్ రాజు నాయక్, రాజిరెడ్డి, వెంకట్ నాయక్, నర్సింహ నాయక్, జూపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి పరామర్శ

వలిగొండ : మండలంలోని దుప్పెల్లి కి చెందిన గాదగొని వెంకటయ్య తల్లి అనారోగ్యంతో మృతిచెందింది. కాంగ్రెస్ ఆలేరు నియోజక వర్గ ఇన్‌చార్జ్ బీర్ల ఐలయ్య ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మామిడికాయల ఎల్లయ్యను పరామర్శించి 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, బీసు వెంకటయ్య, పలుసం స్వామి, ఎర్ర నర్సింహ, భిక్షపతి, పాపయ్య పాల్గొన్నారు.

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

ఆత్మకూరు(ఎం): ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని మొరిపిరాల గ్రామంలోని మారెమ్మ దేవాలయంలో, రహీంఖాన్‌పేటలో శ్రీమహాలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలింగేశ్వర స్వామి దేవాలయాన్ని రూ. 25వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని నాయీ బ్రాహ్మణులకు ఆదివారం పనిముట్లను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, బత్తిని ఉప్పలయ్య, కట్టెకోల హన్మంతు గౌడ్, మల్లేశం గౌడ్, వేముల భిక్షం, రాచమల్ల సత్తయ్య, బొల్లెపల్లి శ్రీహరి, నరేష్ నాయకులు కొత్త మోహన్‌రెడ్డి, తాల్లపెల్లి స్వామి, కప్పె శ్రీశైలం, సామ పద్మారెడ్డి, సామ నవీన్‌రెడ్డి, బత్తిని ఉప్పలయ్య, కట్టెకోల హన్మంతు గౌడ్ పాల్గొన్నారు.

సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ తినిపిస్తున్న మంత్రి జగదీశ్ రెడ్డి

రామన్నపేట : మండల పరిధిలోని వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి జగదీశ్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మహిళలకు చీరలను పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

వలిగొండ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఎదుల్లగూడెం స్టేజీ వద్ద నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శ్యామల రమేష్,బొడ్డుపల్లి నాగరాజు,బొప్పి గణేష్,పల్లపు యాదగిరి, సాయి, శ్రీకాంత్, రాకేష్ ,శరత్, చరణ్, బాలకృష్ణ, రాజశేఖర్ పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని గౌతమి హైస్కూల్‌లో ఆదివారం తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ రావుల జంగయ్యయాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారత బెనర్జీ, పాండురంగం, నర్సయ్య, వెంకటేష్, యాదగిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషిచేయాలి

యాదగిరిగుట్ట : టీడీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుందారం కృష్ణాచారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 15న పట్టణంలో ఆలేరు నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ ఉపాధ్యక్షులు అనంతుల నర్సింహారెడ్డి, రేగు బాల్ నర్సయ్య, సాంబరెడ్డి, ధనుంజయ్య, రాంచర్ల నర్సింహులు, సిద్ధార్థ, చిత్తర్ల శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేములకొండను మండలం చేయాలి



బతుకమ్మ ఆడుతున్న గ్రామస్తులు

వలిగొండ : మండలంలోని వేములకొండను మండలం చేయాలని ఎంపీటీసీ సామ రాం రెడ్డి అన్నారు. వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మహిళలు బతుకమ్మను పేర్చి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడ లక్ష్మీ బాలయ్య, వెంకన్న, బోధ సుదర్శన్, గడ్డం భిక్షపతి, రవీందర్, రమేష్, కాడిగాళ్ల రామ నర్సింహ, అంబటి మోహన్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

యాదగిరిగుట్ట: మండలంలోని యాదగిరిపల్లికి చెందిన బరిగె సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బీఆర్‌ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిరూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బాలనర్సింహ, శ్రీని వా స్, సదానందం, జానీ, రాంచందర్, రాంనర్స య్య, వెంకటేష్, సత్తయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామన్నపేట : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



అడ్డగూడూరు : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



మోత్కూరు : ఉపాధ్యాయులతో విద్యార్థులు

మోత్కూరు: మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం ప్రాథమిక పాఠశాలలో 1998–99 సంవత్సరంలో 7వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరారెడ్డి, వెంకటాచారి, మలిపెద్ది రాంరెడ్డి, చేతరాశి అంజయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన 1992–93 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాశరథి పురస్కార గ్రహిత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, ఉపాధ్యాయులు యాదగిరి, ఎం.ప్రభాకరశర్మ, అచ్యుతరెడ్డి, భిక్షపతి, పూర్వ విద్యార్థి మదూరి వేణుగోపాల్‌రావు, కనుతాల కృష్ణారెడ్డి, దొమ్మాటి నర్సిరెడ్డి, ఆవనగంటి శ్రీను, కర్నాటి నర్సింహ, కృష్ణ, పాశం వెంకట్‌రెడ్డి, ఎర్రంబెల్లి సతీష్‌రెడ్డి, వెంకటేశం, కె. వెంకటేశం, ఇందిర, భార్గవి, పద్మ పలువురు నాయకులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1990–91 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



తుర్కపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, వైద్య సిబ్బంది




భూదాన్‌పోచంపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది తదితరులు

తుర్కపల్లి: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. మహిళ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి సుధీర్‌రెడ్డి, ఎంపీడీఓ ఉమాదేవి, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. ప్రపంచ మహిళ దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మండల వైద్యాధికారి ప్రవీన్ కుమార్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెండెల భారతమ్మ, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, అయోధ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు పోటీలను నిర్వహించారు. అనంతరం పౌష్టికాహారం, పరిసరాల పరిశుభ్రత, సీజనల్‌వ్యాధులు, రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ అమృత ధర్మారెడ్డి, ఉపసర్పంచ్ రాజేందర్, డాక్టర్ సుమ, ఏఎన్ఎం ఎస్. వరలక్ష్మి, ఆశాలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాడాలి



భువనగిరిటౌన్ : పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న అతహర్

భువనగిరిటౌన్ : వైఎస్సార్‌టీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ తెలిపారు. ఆదివారం స్థానిక రహదారి బంగ్లాలో వివిధ పార్టీల నుంచి వైఎస్ఆర్‌టీపీలో చేరడం జరిగింది. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. స్థానిక సమస్యలపై ప్రతి కార్యకర్త పోరాటాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జోగు వెంకటేష్, బాలకృష్ణ, సరిత, నవీన్, నేహాల్, లతీఫ్, జహాంగీర్, హాజీ, అల్తాఫ్, సాయి నివాస్, వాహెద్, సోహైల్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

బీబీనగర్: మండలంలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన కాసుల రాజుకు రూ. 28వేలు, అంబెపు మౌనికకు రూ.14వేలు, కరికి వినోద్‌కు రూ.లక్ష , రామునిగుండ్లతండాలోని ధారవత్ గోవిందుకు రూ. 29,500ల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఆదివారం ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరకంటి బాలచందర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బాలమణి, శాంతి, ఉప సర్పంచ్‌లు శేఖర్‌రెడ్డి, భిక్షపతి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన యాదమ్మకు రూ.లక్ష, కడెం బాలరాజుకు రూ.60వేలు, మేకల దయాకర్‌కు రూ.50వేలు, వారాల మానసకు రూ.48వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ నారి రాజేందర్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సరసాని నర్సిరెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల రవీందర్‌రెడ్డి, వారాల రాంచంద్రారెడ్డి, మేకల చొక్కారెడ్డి, మేకల ప్రభాకర్‌రెడ్డి, పెద్దింటి బాలకృష్ణారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న నాయకులు

పెంట రాములమ్మకు నివాళి

భువనగిరిటౌన్ : మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పెంట రాములమ్మ అంత్యక్రియలను ఆదివారం నిర్వహించారు. ఆమె మృతదేహానికి డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ, బర్రె జహంగీర్, పిట్టల బాలరాజు, గుర్రాల శ్రీనివాస్, ఈరపాక నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సీఓఈ టెస్ట్

మోత్కూరు : సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ టెస్ట్ (సీఓఈ) ఆదివారం పట్టణంలోని బాలుర గురుకుల పాఠశాలలో ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య మాట్లాడుతూ పరీక్షకు 316 మంది విద్యార్థులకు 297 మంది విద్యార్థులు హాజరైనట్లు 19 మంది విద్యార్థులు గైర్హాజర్ తెలిపారు. ఆర్‌సీఓ ఎస్ రజిని పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేయగా పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ ఎ.భిక్షమయ్య, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ నిర్మలమేరి, పరీక్ష ఇన్‌చార్జ్ ఎస్.వెంకటస్వామి పర్యవేక్షించారు.


ఘనంగా బీరప్ప బోనాలు



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

బీబీనగర్: మండలంలోని బ్రమ్మణపల్లి గ్రామంలో ఆదివారం కుర్మ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామివారికి సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం నాయకులు సోమ శంకర్, చీర అయిలయ్య, జంగయ్య, అందె యాదగిరి, మల్లేశ్, శ్రీశైలం, మహేష్, రాములు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

రైతు దీక్షను జయప్రదం చేయాలి



యాదగిరిగుట్ట : సమావేశంలో మాట్లాడుతున్న గుంటిపల్లి సత్యనారాయణ

యాదగిరిగుట్ట: ఈ నెల 10న నిర్వహించనున్న రైతు దీక్షను జయప్రదం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుంటిపల్లి సత్యనారాయణ అన్నారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన కిసాన్‌మోర్చా జిల్లా స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు నష్టం కలిగిస్తున్న ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలన్నారు. వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలన్నారు. నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన పసల్ బీమా యోజనను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొట్టు అబ్బయ్య, ఫకీర్ రాజేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెడ్డి పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు నర్సింహులు, జిల్లా ఉపాధ్యక్షులు మంద నర్సింహ, అశోక్‌రెడ్డి, కార్యదర్శి చిలుకుని మల్లేష్, బొల్లు నర్సింహయాదవ్, బండారు మహేందర్‌రెడ్డి, ఐలయ్య పాల్గొన్నారు.